మరో ప్రజా సంకల్పం

ఆదివారం, 22 నవంబరు 2026 | Evening News Bulletin | పేజీలు : 9

ప్రతిరోజూ సాయంత్రం మరో ప్రజాసంకల్పం ఈ-పేపర్‌లో పత్రికా సమాచారం కోసం ఈ QR కోడ్‌ను స్కాన్ చేసి వాట్సాప్ ఛానల్‌లో జాయిన్ అవ్వండి.

తాడిపత్రిలో పెద్దారెడ్డి ఇంటి వద్ద టీడీపీ గూండాలు నిప్పు పెట్టడంతో తగలబడుతున్న వాహనం



వైఎస్సార్ జిల్లా అంకాలమ్మగూడూరులో ఎంపీ అవినాశ్‌రెడ్డి కాన్వాయ్‌పై రాళ్లు, పెట్రోల్ బాంబులతో దాడి చేస్తున్న టీడీపీ రౌడీలు



పల్లెలపై పచ్చమూకల దౌర్జన్యం

పంచాయతీ ఎన్నికల్లో పచ్చ నేతల అక్రమాలు

నామినేషన్ నుంచి ప్రచారం దాకా అవే దౌర్జన్యాలు

రాష్ట్రంలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో పచ్చ నేతల అక్రమాలు, అన్యాయాలు శృతిమించాయి. దౌర్జన్యాలు చేస్తూ పల్లెల్లో ప్రశాంతంగా ఎల్లో కాలకేయులు పేట్రేగిపోతున్నారు. వైయస్సార్‌సీపీ సానుభూతిపరులు నామినేషన్లు వేయడానికి పచ్చ సైకోలు అడ్డంకులు సృష్టిస్తూ, బెదిరింపులు, దాడులకు తగబడుతున్నారు. అధికారులు, పోలీసులు వారికే సహకరిస్తూ ఎక్కడా స్వేచ్ఛగా నామినేషన్లు వేసే అవకాశం లేకుండా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. మహాభారతంలో దుశ్శాసనపర్వం చూశాం.. ఇప్పుడు ఎల్లో కాలకేయులు అభినవ దుశ్శాసనులుగా మారి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఘోరంగా అవమానపరుస్తున్నారంటూ దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది.



- పత్రాలు చించేసి.. పోటీలేకుండా చేస్తూ అరాచకాలు
- రాళ్లు, కర్రలతో దాడులు.. బెదిరింపుల పర్వం
- కడపలో నామినేషన్ కేంద్రానికే తాళాలు..
- కోనంపేటలో నామినేషన్ పత్రాలు చించేసిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి
- వేంపల్లెలో కంప్యూటర్లు ధ్వంసం..
- తొట్టంబేడులో ముగ్గురు దళిత అభ్యర్థులకు గాయాలు
- బుర్రిపాలెంలో నీలాంబరం గొంతుకు తాడు బిగించిన పచ్చ సైకోలు
- కమ్మకండ్రిగలో టోకెన్ ఇచ్చినా నామినేషన్ స్వీకరించని అధికారులు
- కాట్రావులపల్లిలో భర్త పేరులో ఒక్క అక్షరం తేడాతో సర్పంచ్ అభ్యర్థి నామినేషన్ తిరస్కరణ
- చంద్రబాబు సొంత గ్రామం పరిధిలో 8 సర్పంచ్ నామినేషన్ల తిరస్కరణ
- బంటుపల్లిలో ఇక్షకు వెళ్లి బెదిరింపులు..
- మోర క్లస్టర్‌లో గడువు దాటాకా ఉపసంహరణలు

అక్షరం అడ్డొచ్చిందని ముప్పతిప్పలు..

కాకినాడ జిల్లా కాట్రావులపల్లిలో సర్పంచ్‌గా పోటీ చేయాలనుకున్న గంటికోట అరుణకు తన భర్త పేరులోని ఒక్క అక్షరం అడ్డొచ్చింది. కుల ధ్రువీకరణ పత్రంలో ఆ అక్షరం పొరపాటుగా ఉందని నామినేషన్ తిరస్కరించారు. అప్పీలు చేసుకుందామని పెద్దాపురం వెళ్తే, గడువు దగ్గరపడుతున్నా అధికారులు అందుబాటులో లేరంటూ అభ్యర్థులు కార్యాలయం వద్దే బైఠాయించారు. అదే రోజు కడప జిల్లా పద్దిరాల అభ్యర్థులకు బీసీనం పత్రం ఇచ్చే అవకాశం కూడా దక్కలేదు.

-మిగతా 2-7 పేజీల్లో..





వైఎస్సార్ కడప జిల్లా అగడూరు నామినేషన్ కేంద్రం వద్ద బర్రలు, రాడ్లతో టీడీపీ గూండాలు.. వేంపల్లె నామినేషన్ కేంద్రంలో సామగ్రిని ధ్వంసం చేసిన టీడీపీ రౌడీలు